# సహజ వనరులు

**గాలి:**

1. గాలి భూ ఉపరితలం నుంచి ఎన్ని కిలోమీటర్ల వరకు వ్యాపించింది?

జ. 700 కి.మీ

2. భూమిచుట్టూ ఆవరించి ఉన్న అనంతమైన గాలిని ఏమంటారు?

జ. వాతావరణం

3. వాతావరణంలో నైట్రోజన్, ఆక్సిజన్‌ల నిష్పత్తి ?

జ. 4 : 1

4. మిశ్రమ పదార్థానికి వాయురూపంలో ఉన్నవాటికి ఉదాహరణ ?

జ. గాలి

5. గాజు గ్లాసులో తేరుకున్న సున్నపు నీటిపైకి స్ట్రాపెట్టి నోటితో ఊదిన రంగులేని ద్రవం తెలుపురంగులోకి మారడానికి కారణం ?

జ. కార్బన్ డై ఆక్సైడ్

6. సున్నపుతేట రసాయన నామము ?

జ. కాల్షియం హైడ్రాక్సైడ్

7. సున్నపుతేటకు కార్బన్‌డై ఆక్సైడ్ కలిపినపుడు ఏర్పడిన తెల్లనిరంగు ద్రవం రసాయనిక నామం ?

జ. కాల్షియం కార్బొనేట్

8. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ శాతం ?

జ. 0.03 శాతం

9. ఏ దేశంలో గాలిమరలతో పిండిమరల్ని, నీళ్ళ పంపుల్ని ఆడిస్తారు?

జ. హాలెండ్

SAKSHI

10. ఓ లీటర్ గాలి బరువు ఎన్ని గ్రాములకు సమానం ?

జ. 1.29 గ్రా

11. ఓ చదరపు సెంటీమీటరు భూమ్మీద 1000 గ్రా బరువున్న గాలి ఉన్నా 100 చ.సెం.మీ.భూమిపై ఉన్న గాలి బరువు ?

జ. 100 కిలోగ్రాములు

12. గాలి ప్రవాహం ఏ విధంగా మారుతుంది?

జ. గాలి ఎక్కువ వత్తిడి ఉన్న చోటునుంచి తక్కువ ఒత్తిడి ఉన్న వైపునకు ప్రవహిస్తుంది.

13. నీరు నిండుగా ఉన్న గ్లాసుపై పేపరు ఉంచి గ్లాసును తలకిందులుగా చేసిన పేపరు కిందకు పడదు ఎందుకు ?

జ. పేపర్‌పై గాలి ఊర్ధ్వ పీడనం పనిచేసింది.

14. బకెట్‌లోనికి ఓ బంతి వేసిన అది మునిగి మళ్లీ తేలడానికి కారణం?

జ. బంతిపై గాలికి అధఃపీడనం ఉందని చెప్పవచ్చు

15. గాలికి బరువు ఉందని బెలూన్ ప్రయోగం ద్వారా నిర్ధారణ జరిగింది. బరువున్న ప్రతిపదార్థం పీడనం కలిగిస్తుంది. అయితే గాలి కలుగజేసే పీడనం?

జ. వాతావరణ పీడనం

16. వాతావరణ పీడనాన్ని కొలిచే సాధనం ?

జ. భారమితి

17. తొట్టి భారమితి ద్వారా వాతావరణ పీడనాన్ని కొలవవచ్చు కానీ భారమితిలో ఉపయోగించే ద్రవం?

జ. పాదరసం

18. తొట్టి భారమితిలో టారిసెల్లి శూన్యప్రదేశాన్ని గాజుగొట్టంపై ఎక్కడ గుర్తిస్తారు?

జ. గాజు గొట్టం పైభాగాన

19. సముద్రమట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం ?

జ. 76 సెం.మీ

20. తొట్టి భారమితిని నిర్మించిన శాస్త్రవేత్త ?

జ. టాలిసెల్లి

21. వాహనాల చక్రాలలో గాలి పీడనం కొలిచేందుకు ఉపయోగించే పరికరం?

జ. అనిరాయిడ్ భారమితి

22. గాలి పీడనాన్ని కొలవడానికి ఉపయోగించే ప్రమాణాలు ?

జ. మిల్లీబార్

23. వాతావరణ పీడనం పెరిగిన అనిరాయిడ్ భారమితిలో డయాఫ్రమ్ డబ్బాలోకి చొచ్చుకొని పోయినా సూచిక, చక్రం తిరిగే దిశ ?

జ. సవ్యదిశ

24. అనిరాయిడ్ భారమితిలో సూచిక, చక్రం అపసవ్యదిశలో తిరిగిన భారమితిలో నీవు గమనించేదేమిటి?

జ. పీడం తగ్గుదలను తెల్పును

25. సముద్రమట్టం నుంచి ఎంత ఎత్తు, లోతులో ఉన్నది దేనిద్వారా గుర్తిస్తారు?

జ. పాదరస స్థంభం పొడవుతో

26. సముద్ర మట్టం నుంచి పైకి పోయేకొద్ది గాలి స్థంభం పొడవు తగినా పీడనం ?

జ. తగ్గుతుంది

27. భూగర్భం, గనులు, లోయలలో వాతావరణ పీడనం ?

జ. పెరుగుతుంది

28. సముద్ర మట్టం నుంచి ఎంత ఎత్తుకు పోమేకొద్ది 2.54 సెం.మీ పీడనం తగ్గుతుంది?

జ. 2.72.7 కు

29. సముద్రమట్టం నుంచి 272.7 మీ లోతుకు పోయే కొద్ది పీడనం ?
జ. 2.54సెం.మీ. పెరుగుతుంది

30. భారమితిలో పాదరసమట్టం వేగంగా కిందకు పడిపోయినట్లయితే దాని ప్రభావం ?
జ. తుఫాన్ వచ్చే అవకాశం

31. పాదరస మట్టం నిదానంగా తగ్గడం ?
జ. రాబోయే సాధారణ వర్షానికి సూచన

32. భారమితిలో మట్టం పెరిగితే ?
జ. ఎటువంటి మార్పు జరగదు

33. స్ట్రా ద్వారా పండ్లరసం తాగినపుడు రసం పైకి ఏ విధంగా వస్తుంది?
జ. గాలి పీడనం

34. ప్రస్తుతం వాతావరణంలో గాలి కాలుష్యం ఎంత ఉందని అంచనా?
జ. 35 శాతం పైన

35. ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO సర్వే ప్రకారం ప్రమాదకరమైన వాయువులుగా వేటిని గుర్తించారు?
జ. సల్ఫర్ డై ఆక్సైడ్ , ($SO_2$) నైట్రోజన్ డై ఆక్సైడ్, ($NO_2$), నైట్రిక్ ఆక్సైడ్ (NO)

36. CPCB పూర్తిపేరు ?
జ. కేంద్ర కాలుష్య నివారణ సంస్థ (Central Pollution Control Board)

37. కాలుష్యాన్ని నివిరించడానికి ఉపయోగిస్తున్న వాయువు ?
జ. కంప్రెస్డ్ సహజవాయువు

38. బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, వాహనాలలో ఇంధనం అసంపూర్తిగా మండిన వెలువడే వాయువు?
జ. కార్బన్ మోనాక్సైడ్

SAKSHI

39. అగ్ని పర్వతాలు బద్దలైనపుడు, పెట్రోలియం, డీజల్, కిరోసిన్ మండినపుడు వెలువడే వాయువు ?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్

40. వాతావరణంలో అత్యధిక ఉష్ణోగ్రత ఉంటే ఏర్పడే వాయువు ?

జ. నైట్రోజన్ ఆక్సైడ్స్

41. వేటిని నైట్రోజన్ ఆక్సైడ్స్ అంటారు?

జ. NO, $NO_2$, $NO_3$

42. కిరణజన్య సంయొగక్రియకు అంతరాయం కలిగించేవి?

జ. దుమ్ము, ధూళి, పొగ, దీనినే SPM అంటారు (సస్పెండెడ్ పర్టిక్యులేట్ మ్యాటర్.)

43. బొగ్గు మండించినపుడు వెలువడే వాయువులు ?

జ. CO, $SO_2$, $CO_2$

44. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ అంటే?

జ. కొన్ని వాయువులు సూర్యుడి ఉష్ణాన్ని గ్రహించి భూమి ఎక్కువ వేడెక్కేటట్లు చేయడం

45. గాలిలో అవసరంలేని, హాని కలిగించే పదార్థాలు కలిసి ఉండటం ?

జ. గాలి కాలుష్యం

46. గాలిలో ఆక్సిజన్, నైట్రోజన్‌ల మొత్తం శాతం ?

జ. 21+78 = 99 శాతం

47. గాలిలో అత్యధికంగా ఉండే వాయువు?

జ. నైట్రోజన్ (78 శాతం)

48. చల్లని నీరు కల్గిన గ్లాసు చుట్టూ నీటి బిందువులు ఏర్పడటానికి కారణం ?

జ. నీటి ఆవిరి

49. గాలిపటాలు, విమానాలు గాలిలో ఎగరడానికి కారణం ?

జ. గాలి ఊర్ధ్వ పీడనం

50. సీసారంధ్రం ద్వారా నీరు కింద పడాలంటే గాలికి ఏ పీడనం కల్గించాలి?

జ. పార్శ్వపీడనం

51. గాలిద్వారా వ్యాపించే అంటువ్యాధులు ?

జ. క్షయ, ఫ్లూజ్వరం, తట్టు, కండ్లకలక, గొంతువాపు

52. బి.సి.జి. టీకాను పిల్లలకు ఏ వ్యాధి రాకుండా ఇస్తారు?

జ. క్షయ

53. గాలి ద్వారా వ్యాపించే ఏ వ్యాధి వల్ల రోగి శరీరంపై ఎర్రని మచ్చలు, దద్దుర్లు కన్పిస్తాయి?

జ. తట్టు

54. టీకాలు వేసే పద్ధతిని మొట్టమొదట కనుగొన్న శాస్త్రవేత్త ?

జ. ఎడ్వర్డ్ జెన్నర్

55. 5 సంవత్సరాల లోపు పిలల్లో వచ్చే గొంతుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధి ?

జ. గొంతువాపు /డిఫ్తీరియా

56. డిఫ్తీరియా వ్యాధి రాకుండా పిల్లలకు 6 వారాలనుంచి 9 నెలల్లోపు ఇచ్చే టీకా ?

జ. డిపిటి

57. క్షయవ్యాధి కల్గించే సూక్ష్మ జీవి ?

జ. బ్యాక్టీరియా

58. తట్టువ్యాధికి మరో పేరు ?

జ. పొంగు

59. భూమి ఉపరితలం నుంచి గాలి ఎంత ఎత్తు వరకు వ్యాపించి ఉంటుంది ?

జ. 800 – 1000 కి.మీ.

60. గాలిలో అంశీభూతాలు వాటి సహజ ధర్మాన్ని కోల్పోకుండా పక్కపక్కనే చేరి ఉండటం ?

జ. గాలి సంఘటనం

61. పారిశ్రామిక పరిసరాల్లో గాలిలో ఎక్కువ ఉన్న వాయువు ?

జ. కార్బన్ డై ఆక్సైడ్

62. వృక్షసంపద అధికంగా ఉన్న ప్రాంతంలో కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం?

జ. సమతుల్యం

63. ఏ ప్రాంతంలో గాలిలో నైట్రోజన్ పరిమాణం తక్కువగా ఉంటుంది?

జ. లెగ్యుమినేసి మొక్కలు పెరిగే ప్రాంతం

64. గాలిలోని నైట్రోజన్‌ను మొక్కలకు ఉపయోగపడే నైట్రేట్ రూపంలోకి మార్చే బ్యాక్టీరియా ?

జ. రైజోబియం బ్యాక్టీరియా

65. రైజోబియం బ్యాక్టీరియా ఉండే ప్రాంతాలు ?

జ. లెగ్యుమినేసీ మొక్కల వేరుబుడిపెల్లో

66. జావాలోని మృత్యులోయ, నూపుల్స్ వద్ద ఉన్న గ్రొటెడెల్ కేవ్ ప్రాంతాల్లో ఉండే వాయువు ?

జ. కార్బన్ డై ఆక్సైడ్

67. గాలిలో నీటిఆవిరి పీఠభూమి ప్రాంతాల్లో ?

జ. తక్కువగా ఉంటుంది

68. గాలిలో నీటిఆవిరి ఎక్కువ ఉండే సందర్భం ?

జ. ఉష్ణోగ్రత పెరిగినపుడు

69. గాలిలో నీటిఆవిరి అధికంగా ఉండి నీటిమంచు, పొగమంచు ఏర్పడే కాలం ?

జ. శీతాకాలం

70. గాలిలో నీటిఆవిరి శాతం ?

జ. 1.4

71. వర్షపాతాన్ని కొలవడానికి ఉపయోగించే పరికరం ?

జ. వర్షమాపకం(రైన్‌గేజ్)

72. తొట్టిలో పాదరసం ఉపరితలం మీద ఓ బిందువు వద్ద కలుగజేసిన వాతావరణ పీడనం గొట్టంలోని అదే మట్టం వద్ద మరో బిందువు వద్ద పాదరస స్తంభం కలుగజేసిన పీడనంలో మార్పు

జ. ఒకదానికొకటి సమానం

73. ఎటువంటి పెట్రోల్ వాడటం వల్ల గాలి కాలుష్యాన్ని నివారించవచ్చు?

జ. లెడ్ లేని పెట్రోల్

74. మానవులకు, జంతువులకు, ఊపిరి ఆడకపోవుట, ఆకుల్లో పత్రహరితం నాశనం చేసి పెరుగుదలను నివారించేది ?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్

75. కాన్సర్ వ్యాధిని కల్గించే కాలుష్య పదార్థం ?

జ. స్ట్రాన్షియం- 90

76. భూమి ఉష్ణోగ్రత పెరుగుదలలో ప్రధానపాత్ర వహించేది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

77. అధికపీడన ప్రదేశాల నుంచి అల్పపీడన ప్రదేశాలకు గాలివీయడాన్ని ఏమంటారు ?

జ. పవనం

78. గాలి పీడనంలో మార్పులు వేటివల్ల సంభవిస్తాయి?

జ. ఉష్ణోగ్రత వ్యత్యాసం వల్ల

79. పీడనంలో వ్యత్యాసం వల్ల పెనుగాలులు ఏర్పడుతాయి ఈ పెనుగాలుల ప్రవాహ మార్గం ?

జ. ఎక్కువ పీడనం ఉన్న ప్రదేశం నుంచి తక్కువ పీడనం ఉన్న ప్రదేశం వైపునకు

80. భారీ పెనుగాలులతో కూడిన వర్షం వల్ల ఏర్పడేది ?

జ. తుఫాను